# బీఆర్‌ఎస్‌కు బంపర్ మెజార్టీ ఖాయం

- విప్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ


ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

మాదాపూర్, నవంబర్ 3: హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని సాయినగర్ కాలనీతో పాటు, ల్యాండ్ మార్క్ అపార్ట్‌మెంట్‌లలో స్థానిక బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీకి మద్దతుగా శుక్రవారం స్థానిక కాలనీ వాసులతో కలిసి ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీ విచ్చేసి స్థానిక బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి గాంధీ మాట్లాడుతూ.. శేరిలింగంపల్లిని సమస్యలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దడంతో పాటు అన్నివిధాల అభివృద్ధి చేయడం జరిగిందని, రానున్న ఎన్నికల్లో పూర్తి మెజార్టీతో గెలిపించినట్లయితే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల సహకారంతో శేరిలింగంపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా మరింత బాధ్యతతో పార్టీని బలోపేతం చేసి ముందుకు తీసుకువెళ్లానని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెట్టడానికి నా వంతు శాయశక్తుల కృషి చేస్తానన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గాన్నిఇప్పటి వరకు రూ. 9 వేల కోట్ల నిధులతో అభివృద్ధి చేయడం జరిగిందని, అందరి ఆశీస్సులు, సహకారంతో రాబోయే ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలిపించాలని, నియోజకవర్గాన్ని రెట్టింపు అభివృద్ధి చేస్తానని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ బంగారు సాధనకు ఎంతగానో కృషి చేస్తున్నారు. మహిళలు, మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి మన కేసీఆర్ అని అన్నారు. శేరిలింగంపల్లి ప్రజలు నాపై విశ్వాసంతో ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని కోరారు. అనంతరం స్థానిక ప్రజలు మాట్లాడుతూ ... రాబోయే ఎన్నికల్లో మా పూర్తి మద్దతు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీకేనని అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి గాంధీని మరోసారి బంపర్ మెజార్టీతో గెలిపించుకుంటామని తీర్మానం చేశారు. శేరిలింగంపల్లిలో తిరుగులేని మెజార్టీని ఇచ్చి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కానుకగా అందిస్తామన్నారు. భారీ మెజార్టీతో గులాబీ జెండా ఎగురవేసి అఖండ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# బీఆర్‌ఎస్‌లోకి భారీగా చేరికలు



బీఆర్‌ఎస్‌లో చేరిన భవన నిర్మాణ సంఘం నేతలు


మియాపూర్, నవంబర్ 3 : సార్ అంటే సకల జనుల సర్కార్ అని కుల మత ప్రాంత ధనిక బీద తేడా లేకుండా అందరినీ సమానంగా చూసేది తమ ప్రభుత్వమని విప్ అరెకపూడి గాంధీ అన్నారు. అన్ని వర్గాల ప్రజాదరణతో ఎన్నికలలో మూడోసారి ఘన విజయం సాధిస్తామన్నారు. హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని హైదర్‌నగర్‌కు చెందిన మైనార్టీలు, ఏఎస్ రాజునగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు హఫీజ్‌పేట్ డివిజన్‌కు చెందిన భవన నిర్మాణ కార్మికుల సంఘం ప్రతినిధులు, బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్‌ఎస్ నేతలు డాక్టర్ ప్రభాకర్, శేఖర్ గౌడ్, నిమ్మల రామకృష్ణల ఆధ్వర్యంలో విప్ గాంధీ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ మేరకు శుక్రవారం విప్ గాంధీ తన నివాసంలో వారందరికీ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా విప్ గాంధీ మాట్లాడుతూ కార్మిక, కర్షక చేనేత సహా ఎన్నో రంగాలకు తమ ప్రభుత్వం సంపూర్ణ చేయూతనిచ్చిందన్నారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం కార్పొరేషన్‌లను ఏర్పాటు చేసి వారి పురోగతి కోసం పాటుపడిందని విప్ గాంధీ పేర్కొన్నారు. ఉచిత విద్య, వైద్యం, ఉపాధితో పాటు వెసులుబాట్లను కల్పించి ప్రజలందరి సంపూర్ణ పురోభివృద్ధికి బాటలు వేసిందన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఎన్నికలలో తమకు సంపూర్ణ మద్దతును ఇచ్చి మూడోసారి ఘన విజయాన్ని అందించాలని విప్ గాంధీ కోరారు. నియోజకవర్గ సమగ్రాభివృద్ధే ధ్యేయంగా తాను అవినీతి రహితంగా కృషి చేసినట్లు, రాబోయే రోజులలో మరింతగా కృషి చేస్తాననిఇ విప్ గాంధీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్‌ల పార్టీ నేతలు పాల్గొన్నారు.

**శేరిలింగంపల్లిలో కారు గెలుపు ఖాయం**

శేరిలింగంపల్లి, నవంబర్ 3: శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కారు గెలుపు ఖాయమని ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా అధ్వర్యంలో గోపన్‌పల్లి ఆటో యూనియన్ నాయకులు దాదాపు 50 మంది శుక్రవారం ఎమ్మెల్యే గాంధీ సమక్షంలో బీఆర్‌ఎస్ చేరారు. ఈ సందర్భంగా గులాబీ కండువలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రేటర్‌లో మరెక్కడ లేనివిధంగా అభివృద్ధి పనులు శేరిలింగంపల్లిలో చేపట్టడం జరిగిందని అన్నారు. ప్రజలు అభివృద్ధిని చూసి బీఆర్‌ఎస్ పార్టీ పట్ల ఆకర్షితులై పార్టీలకు అతీతంగా బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సుప్రజ గ్రూప్ ఆఫ్ హోటల్స్ చైర్మన్ తూడి ప్రవీణ్, బీఆర్‌ఎస్ నాయకులు నీరుడి గణేష్ ముదిరాజ్, శంకరి రాజు ముదిరాజ్, శ్రీనుపటేల్, రాగం జంగయ్య యాదవ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్‌ఎస్‌లో చేరిన మైనార్టీలతో విప్ గాంధీ


బీఆర్‌ఎస్‌లో చేరిన వివిధ పార్టీల నాయకులు, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబాతో ప్రభుత్వ విప్ అరెకపూడి గాంధీ

## తొలి రోజు ఒక నామినేషన్ దాఖలు

- గెజిట్ నోటిఫికేషన్‌కు విడుదల చేసిన ఆర్వో
- కార్యాలయం వద్ద పటిష్ఠ బందోబస్తు


ఆర్వో కార్యాలయంలో ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్‌ను నోటీసు బోర్డులో ప్రదర్శిస్తున్న ఆర్వో శ్రీనివాసరెడ్డి

మియాపూర్, నవంబర్ 3 : శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ శుక్రవారం ప్రారంభమైంది. ఇక్కడి ఆర్వో కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ ఘట్టానికి శ్రీకారం పడగా.. తొలి రోజు ఒక్క నామినేషన్ దాఖలయింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్ తన నామినేషన్‌ను మధ్యాహ్నం 2.50 గంటల సమయంలో ఆర్వోకు అందించారు. నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో ఇక్కడి ఆర్వో కార్యాలయంలో పూర్తి స్థాయి ఏర్పాట్లు చేసారు. నామినేషన్ల ప్రక్రియకు ముందు ఉదయమే ఆర్వో కార్యాలయంలోని నోటీసు బోర్డులో ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్‌ను ఆర్వో ప్రదర్శించారు. అనంతరం నామినేషన్ల స్వీకరణను ప్రారంభించారు. కాగా నామినేషన్ల స్వీకరణ నేపథ్యంలో ఆర్వో కార్యాలయం వద్ద పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసారు. అయిదంచెల భద్రతను కల్పించారు. మాదాపూర్ ఏసీపీ శ్రీనివాస్‌రావు పోలీస్ నోడల్ అధికారి నేతృత్వంలో చేపట్టిన బందోబస్తు చర్యలను మాదాపూర్ డీసీపీ గోనె సందీప్ పరిశీలించారు. నామినేషన్ల సమర్పణకు వచ్చే అభ్యర్థులు నిబంధలను పాటించాలని సూచించారు. కాగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ నేపథ్యంలో సాధారణ ప్రజలను ఎవరినీ లోపలికి అనుమతించలేదు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ సమయం కొనసాగింది.

### నేటి నుంచి వేంకటేశ్వరస్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలు

కొండాపూర్, నవంబర్ 3 : చందానగర్‌లోని విశాఖ శ్రీ శారదా పీఠ పాలిత శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయ (28వ) బ్రహ్మోత్సవాలు శనివారం నుంచి ప్రారంభం కానున్నట్లు ఆలయ కమిటీ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొంది. బ్రహ్మోత్సవాల ప్రారంభోత్సవంలో నవంబర్ 4వ తేదీ ఉదయం విష్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, దీక్షాధారణ, అకల్మష హోమం, హారతి ప్రసాద ములు, అన్నప్రసాద వితరణను నిర్వహించనున్నట్లు తెలిపారు. నవంబర్ 4 నుంచి 9వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు కొనసాగుతాయని, విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతి, ఉత్తర పీఠాధిపతులు స్వాత్మానందేంద్ర సరస్వతుల ఆశీస్సులతో ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు పాల్గొని స్వామి ఆశీస్సులు పొందవల్సిందిగా తెలిపారు.

### అది ప్రభుత్వం అనుమతించిన మద్యమేనా..

బాలానగర్, నవంబర్ 3 : కల్తీ మద్యాన్ని గుర్తించడం కోసం ప్రత్యేక యాప్ అందుబాటులోకి వచ్చిందని బాలానగర్ ఎక్సైజ్ సీఐ వేణుకుమార్ తెలిపారు. శుక్రవారం బాలానగర్ ఎక్సైజ్ స్టేషన్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. కల్తీ మద్యం అమ్మకాలను నివారించడానికి ప్రత్యేక యాప్‌ను రూపొందించినట్లు తెలిపారు. గూగుల్ ప్లే స్టోర్‌లో వెరిట్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని స్కాన్ చేయడం ద్వారా మద్యం బాటిల్ ప్రభుత్వం తయారు చేసిందా.. లేదా ఎవరైనా కల్తీ మద్యం తయారు చేశారా.. అనే సమాచారం ఇట్టే తెలిసిపోతుందని తెలిపారు. ఒకవేల ఎవరైనా వ్యక్తులు కల్తీ మద్యం కొనుగోలు చేసినట్లు గుర్తిస్తే టోల్ ఫ్రీ నంబర్ 18004252523కు ఫోన్ చేసి సమాచారం అందించవచ్చని సూచించారు. తద్వారా కల్తీ మద్యం తయారు చేసే వారిని పట్టుకోవడం సులువుగా మారనుందని తెలిపారు.

## బీఆర్‌ఎస్‌పై ప్రజల్లో పూర్తి నమ్మకం ఉంది


చందానగర్‌లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న కార్పొరేటర్ మంజులరెడ్డి

కొండాపూర్, నవంబర్ 3 : బీఆర్‌ఎస్‌పై ప్రజల్లో పూర్తి స్థాయి నమ్మకం ఉందని చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథరెడ్డి అన్నారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీకి మద్దతుగా శుక్రవారం చందానగర్ డివిజన్ పరిధిలో ఇంటింటి ప్రచారంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షులు రఘునాథరెడ్డి, నాయకులు రఘుపతిరెడ్డి, నాగరాజు, బొబ్బ దామోదర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, ధనలక్ష్మి, వరలక్ష్మి, మల్లికార్జున్, మహబూబ్, సుబ్బారావు, మల్లేశ్, నరేందర్, రాజశేఖర్, రాహుల్, ఉదయ్, రషీద్, పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమానికి బీఆర్‌ఎస్ కృషి

కాంగ్రెస్ పార్టీ నేతలకు కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే గాంధీ

కొండాపూర్, నవంబర్ 3 : ప్రతి నాయకుడు, కార్యకర్తకు బీఆర్‌ఎస్ పార్టీ సముచిత గౌరవం ఇస్తుందని, పార్టీ సిద్ధాంతాలు, పరిపాలనను నచ్చి చేరే వారికి సముచిత స్థానం కల్పిస్తున్నట్లు శేరిలింగంపల్లి బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. శుక్రవారం కొండాపూర్ డివిజన్ పరిధిలోని మార్తాండనగర్‌కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కృష్ణతో పాటు పార్టీలో చేరిన ఇతర కార్యకర్తలను ఎమ్మెల్యే గాంధీ, డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ సమక్షంలో కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధిల సాధనకు నిరంతరాయంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు.

**బీఆర్‌ఎస్ నూతన కార్యాలయం ప్రారంభం..**

కొండాపూర్ డివిజన్ పరిధిలోని మార్తాండనగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, స్థానిక కార్పొరేటర్ హమీద్ పటేల్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. ప్రజలు ఆదరిస్తున్న తీరును చూస్తుంటే ఎన్నికల్లో ప్రతిపక్షాలకు డిపాజిట్లు దక్కవన్నారు. ఎన్నికల వేళ వచ్చి పోయే టూరిస్టులకు, సీట్ల కోసం పార్టీలు మారే మోసగాళ్లను నమ్మే పరిస్థితులు లేవన్నారు. వచ్చే ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మార్తాండనగర్ బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ హమీద్ పటేల్